## రాగల శివకృష్ణ ఆధ్వర్యంలో కృష్ణపట్నం పంచాయతీలో పెన్షన్ల పంపిణీ



**ముత్తుకూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** ముత్తుకూరు మండలంలోని కృష్ణపట్నం పంచాయతీలో టిడిపి మండల యువత అధ్యక్షులు రాగల శివకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం అర్హులైన వారికి పెన్షన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 1వ తేది సెలవు కావడంతో ఒక్క రోజు ముందే పెన్షన్లను పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. అనంతరం సచివాలయం సిబ్బందితో కలిసి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశామన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటి అమలు చేస్తూ ఉందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యంగా సంక్షేమ పథకాలకు దూరంగా ఉన్న అమాయక గిరిజనులను దత్తత తీసుకోమని పలు కంపెనీలకు సిఫారసు చేయడం చాలా అభినందనీయమన్నారు. ఆయన సహకారంతోనే కృష్ణపట్నం గిరిజనులకు పక్కా గృహాలను ఏర్పాటు చేస్తామని అన్నారు.సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా ఎస్పీ



**నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** ఇటీవల చోటుచేసుకుంటున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అవగాహనతో పాటు అప్రమత్తతతో వ్యవహరించాలని జిల్లా ఎ స్పీ అజిత వేజెండ్ల పేర్కొన్నారు. నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సైబర్ నేరాల అవగాహన సద స్సులో ఎస్పీ పాల్గొని సైబర్ నేరాలపై అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు. ఆమె మాట్లాడుతూ ఆధునిక కాలంలో ఓ వైపు సాంకేతికత సరికొత్తపుంతలు తొక్కుతుంటే మరో వైపు సైబర్ నేరగాళ్ల నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. తక్కువ సమయంలో సులువుగా ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆశను సైబర్ నేరగాళ్లు అస్త్రంగా ఎంచుకుంటున్నారని తెలిపారు. సోషల్ మీడియా వేదికగా వేధింపులకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం చర్యలు చేపట్టడం జరుగు తుందని స్పష్టం చేశారు. సైబరు నేరగాళ్ళ చేతుల్లో మోసపోయినపుడు ఎటువంటి సంకోచం, సందేహాలు పెట్టుకోకుండా వెంటనే ఫిర్యాదు చేసేందుకు ముందుకు రావాలని సూచించారు. అనంతరం జిల్లాలో జరిగిన పలు సైబర్ నేరాలను వివరించి, సైబర్ నేరాలు జరుగు విధానాలు, నివారణ చర్యలపై అందరికీ అవ గాహన కల్పించారు. సిబిఐ, ఈడి వంటి దర్యాప్తు సంస్థలు, ఏసీబీ పోలీసు అధికారులు వీడియో కాల్స్ చేయరని, అసలు వీడియో కాల్స్ ద్వారా అరెస్టు చేయరని, ఫేక్ పోలీస్, ఏసీబీ అధికారులుగా ఫోన్ చేసి బెదిరించి డబ్బులు వసూలు చేసే మోసాలు పెరుగుతున్నాయని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఫోన్ ద్వారా డబ్బు లు అడిగితే నమ్మవద్దని హెచ్చరించారు. లోన్ యాప్‌ల ద్వారా ఫోటోలు యాక్సెస్ చేసి మార్ఫింగ్ చేసి వేధింపులకు గురిచేస్తున్నారు. గుర్తింపు పొందిన బ్యాంకింగ్ యాప్‌లను మాత్రమే వినియోగించాలని హితవుపలికారు. సోషల్ మీడియా ద్వారా అధిక లాభాల పేరుతో జరుగుతున్న మోసాలపై అప్రమత్తంగా ఉం డాలని సూచించారు. సెబీ గుర్తింపు పొందిన ప్లాట్‌ఫామ్‌లలో మాత్రమే పెట్టుబడులు పెట్టాలని సూచిం చారు. సైనికులు, ప్రభుత్వ ఉద్యోగులుగా నటిస్తూ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయమని అడిగే మోసాలపై హెచ్చ రించారు. అధికారుల ఫోటోలను డీపీగా పెట్టుకొని అత్యవసర డబ్బులు అడిగే మెసేజ్‌లను ధృవీకరిం చ కుండా నమ్మవద్దని సూచించారు.పీఎం కిసాన్, బ్యాంక్ రివార్డ్స్ పేరుతో వచ్చే ఏపీకే లింక్‌లను క్లిక్ చేయవద్దని హెచ్చరించారు. సైబర్ నేరాలు ఇతర ఆన్లైన్ మోసాల బారిన పడిన వెంటనే 1930 కు ఫిర్యాదు చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్ / సైబర్ క్రైమ్ కార్యాలయాన్ని సంప్రదించాలని, తద్వారా సమస్య పరిష్కార దిశగా చర్యలు తీసుకోవచ్చునని తెలియజేశారు అడిషనల్ ఎస్పీ సిహెచ్.సౌజన్య, టౌన్ఇంచార్జ్ డిఎస్పీ గిరిధర్, రూరల్ డిఎస్పీ గట్టమనేని శ్రీనివాసరావు,ఎస్బిడిఎస్పీ శ్రీనివాసరావు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ సిటిజన్స్, మెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ డా. మస్తాన్ బాషా, కాలేజీ విద్యార్థులు, యువకులు, పోలీసు అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ వేడుకల్ని సురక్షితంగా జరుపుకుందాం: ఎస్పీ



**నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** న్యూ ఇయర్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా సంతోషంగా జరుపుకుందామని జిల్లా ప్రజలకు ఎస్పీ రజిత వేజెండ్ల పిలుపునిచ్చారు. న్యూ ఇయర్ సందర్భంగా బీచ్‌లకు భారీగా సందర్శకులు వచ్చే అవకాశం ఉన్నందున, ప్రమాదాలు, చెడు ప్రవర్తనలను అరికట్టేందుకు కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. మహిళలను వేధించడం, అసభ్య ప్రవర్తన చేయడం వంటి చర్యలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టులు చేస్తారని తెలిపారు. బీచ్ ప్రాంతాల్లో బణాసంచా (టపాసులు) కాల్చడం పూర్తిగా నిషేధమన్నారు. రాత్రి సమయంలో సముద్రం, నదుల్లో స్నానాలకు అనుమతి లేదని స్పష్టంచేశారు. డ్రగ్స్ వినియోగిస్తే వినియోగదారులతో పాటు ఈవెంట్ నిర్వాహకులపై కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సామాజిక వ్యతిరేక కార్యకలాపాలపై అనుమానం ఉంటే వెంటనే పోలీస్ హెల్ప్‌లైన్ 112 కు సమాచారం ఇవ్వాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పేర్కొన్నారు.సాంస్కృతిక కార్యక్రమాలు అనుమతించిన సమయా ల్లోనే ముగించాలని, వాహనాలకు సరైన పార్కింగ్ ఏర్పాటు చేయాలని రోడ్డు రాకపోకలకు ఆటంకం కలగకూడదని సూచించారు. ప్రతి ముఖ్య కూడలిలో ప్రత్యేక పోలీస్ బృందాలు మోహరించబడతాయని, అసభ్య ప్రవర్తన, బహిరంగంగా మద్యం సేవించడం, మద్యం మత్తులో ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడిపేవారిని గుర్తించేందుకు బాడీ-వోర్న్ కెమెరాలు ఉపయోగిస్తామని, ట్రిపుల్ రైడింగ్, మైనర్లు వాహనాలు నడపడం, అధిక వేగం, సైలెన్సర్లు తొలగించడం, స్టంట్లు, రాంగ్ పార్కింగ్, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలకు వాహనాలు సీజ్ చేసి లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రత్యామ్నాయ డ్రైవర్ ఉన్నట్లయితే అతనికి కూడా బ్రెత్ టెస్ట్ నిర్వహిస్తామన్నారు. నగరాన్ని ప్రమాద రహిత నగరంగా మార్చి, న్యూ ఇయర్‌ను సురక్షితంగా జరుపుకోవడానికి ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## కార్యకర్తలకు అండగా ఉంటాం



**నెల్లూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త వైద్యం** ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తల పాత్ర కీలకమైంది. అవార్డులు పొందిన 32మందికాదు.. ప్రతి కార్యకర్త ఈ విషయంలో ఉత్సాహంగా ముందుకు సాగుతు న్నారు. వైసీపీ ప్రభుత్వంలో అరాచకాలు,అక్రమ కేసులకుఎదురొడ్డి కార్యకర్తలు ధైర్యంగా నిలబడ్డారు. 2025లో కూటమి ప్రభుత్వ పాలన విజయవంతంగా జరిగింది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బీజేపీ సహకారంతో అభివృద్ధి, సంక్షేమంలో కొత్త చరిత్ర సృష్టించారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం మూసేసిన కీలకశాఖలను తిరిగిగాడిలో పెట్టారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలి.

## కాపు భవన్లో అదనపు అంతస్తుకు శంకుస్థాపన చేసిన మంత్రి నారాయణ



**నెల్లూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త-వైద్యం** 2026 జూన్ 12 నాటికి కాపు భవనాన్ని పూర్తిస్థాయిలోకి అందు బాటులోకి తెస్తామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు.బుధవారం సాయంత్రం ఇరుగాలమ్మ గుడి వద్ద ఉన్న కాపు భవనానికి అదనపు అంతస్తుకు మంత్రి నారాయణ శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడారు 2014 19 కాలంలో అప్పుడు ఉన్న 13 జిల్లాలలో జిల్లాకు ఒక కాపు భవన్ ఉండాలని అప్పటి ముఖ్యమంత్రి సూచించడం జరిగిందని తెలిపారు తదను గుణంగా మూడు ఎకరాల 41 సెంట్లు భూమిని.. దేవాలయం వద్ద 41 డివిజన్లో కేటాయించడం జరిగిందన్నారు. భవన నిర్మాణానికి తమ పిల్లలు కోటి రూపాయలు అప్పట్లో ఇవ్వడం జరిగింది అన్నారు. గత కొంతకాలంగా భవనం నిరాదరణకు గురై మంచినీటి వసతి లేక, స్లాబులు పెచ్చులు వాడడం వంటివి జరిగాయని..అదనపు భవనం ఏర్పాటుకు రెండు కోట్లతో అంచనాలు వేయడం జరిగిందని దానిలో కోటి రూపాయలు నారాయణ గ్రూప్ నుంచి ఇవ్వడం జరుగుతుందన్నారు. మరో కోటి రూపాయలు సీయస్ ఆర్ ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు..జూన్ 2026 జూన్ 12 నాటికి పనులు పూర్తి చేసి కాపు భవనాన్నీ ప్రజలకు అందుబాటులోకి తేవడం జరుగుతుందన్నారు... పేదలు నిరుపేదలు అతి తక్కువ ఖర్చుతో కాపు భవనాన్ని వాడుకోవచ్చు అని తెలిపారు ...కాపు భవన్ నిర్వహణకు కమిటీని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని దానికి కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మేయర్ రూప్ కుమా ర్ యాదవ్,కమీషనర్ నందన్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, మాజీ మేయర్ భాను శ్రీ, టిడిపి రాష్ట్ర నేత గిరిధర్ రెడ్డి, కాపు నాయకులు అశోక్,కిషోర్, శ్రీనివాసలు ..స్థానిక జనసేన టిడిపి,బీజేపీ నేతలు పాల్గొన్నారు

## టీడీపీ లీగల్ సెల్ న్యాయవాదుల ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు




నెల్లూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త- వైద్యం నెల్లూరు వేదాయపాళెం కార్యాలయంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డితో కలిసి వేడుకలు జరుపుకొన్న న్యాయవాదులు సోమిరెడ్డితో కేక్ కట్ చేయించిన అనంతరం విద్యార్థులకు ఉపయోగపడేలా పుస్తకాలు అందజేత న్యాయవాదులతో పాటు ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన సోమిరెడ్డి2019-24 మధ్య వైసీపీ అరాచకాలు, అక్రమ కేసుల నుంచి సామాన్యులతో పాటు టీడీపీ శ్రేణులకు రక్షణ కల్పించడంలో లీగల్ సెల్ న్యాయవాదుల కృషి ఎనలేనిదని వెల్లడినూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షపుచ్చలపల్లి గీతావాణి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న గుణసాగర్, గౌస్ బాషా, సురేష్, సునీల్, సుధీర్, షఫీవుల్లా, సుధీర్, ఇర్ఫాన్, మల్లికార్జున తదితరులు

## ఖాతాదారులకు క్యాలెండర్లు, డైరీలు పంపిణీ



**వింజమూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త** వింజమూరు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఖాతాదారులకు నూతన సంవత్సరంను పురస్కరించుకుని ఎస్బీఐ బ్యాంకు మేనేజర్ రామకృష్ణ వింజమూరు పట్టణంలో ఉత్తమ ఖాతాదారులకు క్యాలెండర్లను డైరీలను అందజేశారు. స్థానిక ఆదిలక్ష్మీ ప్రొవిజన్ షాప్ యజమాని మూలి హజరత్ రెడ్డి కలిసి డైరీ అందజేశారు. ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్ రామకృష్ణ మాట్లాడుతూ ఖాతాదా రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తమ బ్యాంకు పరిధిలో ఉత్తమ ఖాతాదారులకు, ఖాతాదారులను స్వయంగా కలిసి వారికి క్యాలెండర్లు, డైరీలను అందజేసి తమ శాఖ పరిధిలోని వివిధ రకాల స్కీములను వివరించి వారి ఖాతాలను తమ బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ షబ్బీర్, సిబ్బంది పాల్గొన్నారు.

## మండల ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు



**కొడవలూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** మండల ప్రజలు పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి కొత్త సంవత్సర వేడుకలు కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకుంటూ, గతంలో మధుర జ్ఞాపకాలను గుర్తించుకుంటూ, భవిష్యత్తు వైపు ఆశతో అడుగులు వేయాలని స్థానిక తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి పేర్కొన్నారు. నూతన సంవత్సరంలో ప్రజలకు సంతోషం, ఆరోగ్యం, విజయం తీసుకురావాలని కోరుకుంటూ మండల ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, సహోద్యోగులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

## పెమ్మారెడ్డి పాలెం సర్పంచికి ఘన సన్మానం



**కొడవలూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** మండలం పెమ్మారెడ్డి పాలెం గ్రామ సర్పంచ్ వల్పాపురం నవీన్ కు గ్రామ పంచాయతీ, సచివాలయం అధికారులు నూతన సంవత్సరం ముందస్తులో భాగంగా సాలువాలతో సత్కరించి ఘన సన్మానం చేశారు. గ్రామ అభివృద్ధి పట్ల ఎంతో కృషి చేస్తూ, ప్రజా సమస్యలను తన సమస్యంటూ గ్రామ అధికారులకు తెలిపి పరిష్కారం చేస్తున్న సర్పంచ్ కి నూతన సంవత్సరం శుభాకాంక్షలు గ్రామ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీలత, గ్రామ వీఆర్వో ఏడుకొండలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారుల అనుసంధానం వాజ్‌పేయి చలువే



**కోవూరు, డిసెంబరు31 ప్రభాతవార్త :** భారత ప్రధాన మంత్రిగా అటల్ బిహారీ వాజ్‌పేయి ఉన్న సమయంలో దేశం మొత్తం మీద గ్రామీణ సడక్ యోజన పేరుతో అన్ని గ్రామాలకు రోడ్లు వేసిన ఘనత ఆయనకే దక్కిందని బీజేపీ రాష్ట్ర స్పోక్స్ పర్సన్ కె. ఆంజనేయరెడ్డి అన్నారు. కోవూరు మండలం పడుగుపాడులోని వైకేఆర్అండ్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం అటల్ స్మృతి సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారుల అనుసంధానం పేరుతో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అన్ని రహదారులు అనుసంధానం చేశారన్నారు. నిరుపేద కుటుంబంలో జన్మించి భారత ప్రధానమంత్రి స్థాయికి ఎదిగినటువంటి అటల్ బిహారీ వాజ్‌పేయి ఒక వ్యక్తి కాదని, శక్తి అన్నారు. అటువంటి మహనీయుని శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన జీవిత చరిత్రను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కార్యకారిణి సుభాష్, మండల పార్టీ అధ్యక్షుడు పోలిశెట్టి వెంకటసుబ్బారావు, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చేవూరు వినయ్ నారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు కాసా శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి ఏ. నాగవేణి, బుచ్చి అర్బన్ అధ్యక్షుడు రామిశెట్టి కళ్యాణ్‌కుమార్, రూరల్ అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి, కైలాసం శ్రీనివాసులురెడ్డి, కోటారెడ్డి, పగడాల మురళీకృష్ణ,ఉన్నారు.

## రాజశేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



కోవూరు, డిసెంబరు31 ప్రభాతవార్త : కోవూరు నియోజకవర్గ ఎన్‌టీవీ రిపోర్టర్ రాజశేఖర్ అకాల మరణంపట్ల కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు.ఈ మేరకు బుధవారం రాజశేఖర్ నివాసానికివెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. విషాదంలో ఉన్న రాజశేఖర్ సతీమణి, పిల్లలను ఓదార్చి తన సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కష్టసమయంలో ప్రభుత్వంతో పాటు తాము కూడా రాజశేఖర్ కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఇటువంటి సమయంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, తెలుగు యువత నాయకులు సాయిరెడ్డి, సాయి కార్తీక్, తదితరులు ఉన్నారు.

## లక్ష్యాన్ని ఎంచుకుని చదివితే సత్ఫలితాలు



**కోవూరు, డిసెంబరు31 ప్రభాతవార్త** : పదవ తరగతి విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలని జిల్లా బీసీ సంక్షేమ సాధికారత అధికారిణి పి. వెంకటలక్ష్మమ్మ తెలిపారు. కోవూరులోని బీసీ బాలికల వసతి గృహంలో బుధవారం జిల్లా ఆరోగ్య శ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ సుధీర్‌కుమార్ విద్యార్థుల పట్ల ఉన్న ప్రత్యేకమైన అభిమానంతో విద్యార్థినులకు తన సొంత నిధులతో దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ వంద రోజుల పాటు కేవలం చదువు పట్లే దృష్టి సారిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. విద్యార్థుల పట్ల ఉన్న ప్రత్యేకమైన అభిమానంతో డాక్టర్ సుధీర్‌కుమార్ నూతన సంవత్సర సందర్భాన్ని పురస్కరించుకుని నాణ్యమైన ఖరీదైన దుస్తులు పంపిణీ చేయడం అభినందనీయమని, ఇందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏబీసీడబ్ల్యూ ఎం. శ్రీదేవి, బీసీ సంక్షేమాధికారి సుమలతారెడ్డిలు పలు సూచనలు చేశారు. అనంతరం దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు ఉన్నారు.

## ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ



**చేజర్ల డిసెంబర్ 31 ప్రభాతవార్త చేజర్ల** మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న పేద ప్రజలు వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు .ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ ఒకటోవ తేది పంపిణీ చేయాల్సి ఉండగా ఒక్కరోజు ముందుగాబుధవారం ఉదయం పేదల ఇంటి వద్దకు వెళ్లి సచివాలయం అధికారులు ప్రజా ప్రతినిధులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచనల మేరకు పెద్దఎత్తున ప్రజాప్రతినిదులు పార్టీ నాయకులు సామాజిక పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. చేజర్ల తెలుగుదేశం పార్టీ సినియర్ నాయకులు మాజీ ఎంపిపి రావి పెంచలరెడ్డి తెలుగుదేశం పార్టీ సినియర్‌నాయకులు రావి లక్ష్మీనరసారెడ్డి, సొసైటీ అధ్యక్షులు బూదళ్ళ వీరరాఘవరెడ్డి, సామాజిక పెన్షన్ పంపీణి కార్యక్రమంలో పాల్గొన్నారు. తూర్పు కంభంపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపిపి అన్నలూరు శ్రీనివాసులునాయుడు, కొమ్మి రమేష్‌నాయుడు, సామాజిక పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కొలపనాయుడు పల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు అచ్చాల నారాయణరెడ్డి, అచ్చాల సుబ్బారెడ్డి, చేతుల మీదుగా పించన్లు పంపీణి చేశారు. పెరుమాళ్ళపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జయంతుల నాయుడు పెన్షన్లు కార్యక్రమంలో పాల్గోన్నారు. ఆదూరుపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్‌నాయకుడు చీర్ల వెంకటేశ్వర్లు పింఛను కార్యక్రమంలో పాల్గోని లబ్ధిదారులకు అందజేశారు. మిగిలిన గ్రామ పంచాయితీలలో ఆయా గ్రామ తెలుగుదేశం పార్టీనాయకులు అధికారులు సామాజిక పెన్షన్లు పంపీణి చేయడం జరిగింది.

## కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన కలువాయి జేపీసీ ప్రతినిధులు




**నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 31, ప్రభాతవార్త** కలువాయి మండలాన్ని నెల్లూరు జిల్లాలో కొనసాగించేలా కృషి చేసిన జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్లకు జేపీసీ ప్రతినిధులు మండల టిడిపి కన్వీనర్ చల్లా రఘురామిరెడ్డి నేతృత్వంలో జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. బుధవారం కలెక్టరేట్ ఆవరణంలోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ను కలిసిన వారు మొక్క అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. దీర్ఘకాలంగా నెల్లూరు జిల్లాలో ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో కొనసాగుతున్న కలువాయి మండలాన్ని తిరుపతి జిల్లాలో విలీనం చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో అందుకు నిరసనగా 25 రోజులపాటు జేపీసీ ఆధ్వర్యంలో వివిధ రకాలుగా ప్రదర్శన నిర్వహించిన మండల ప్రజలు కలెక్టరేట్ చరిత్రలో కనివిని ఎరిగిన విధంగా భారీ స్థాయిలో ధర్నా నిర్వహించిన విషయం విదితమే. 70 కిలోమీటర్లు జిల్లా కేంద్రానికి 35 కిలోమీటర్లు డివిజన్ కేంద్రానికి దూరంగా ఉన్న తమ మండలాన్ని సుదూరంగా ఉన్న తిరుపతి జిల్లాలో కలపవద్దని వారు కలెక్టర్ ను కాళ్లు పట్టుకొని వేడుకున్న విషయం విధితమే. మండల ప్రజల అభీష్టాన్ని మండలాన్ని తిరుపతి జిల్లాలో కలిపితే వారు పడే ఇబ్బందులను నివేదిక రూపంలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి కలెక్టర్ తీసుకుపోవడం జరిగింది. ఈ నేపథ్యంలో మండలాన్ని నెల్లూరు జిల్లాలో ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోనే కొనసాగించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో జేపీసీ ప్రతినిధులు జిల్లా కలెక్టర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. మీరు చేసిన పోరాట ఫలితమే కాగా తనకు కృతజ్ఞతలు తెలియజేసేందుకు వచ్చి శాలువా కప్పబోయిన మండల టిడిపి కన్వీనర్ చల్లా రఘురామ రెడ్డికే ఆ శాలువా కప్పిన జిల్లా కలెక్టర్ మీరు చేసిన పోరాట ఫలితంగానే కలువాయి మండలం నెల్లూరు జిల్లాలో కొనసాగేలా చేసిందన్నారు. మాతో పాటు మా బిడ్డలు కూడా మీకు విధేయులై ఉంటారని రఘురామిరెడ్డి ఈ సందర్భంగా కలెక్టర్ తో పేర్కొన్నారు.

## మసీర్ అహ్మద్ సేవలు నిరుపమాణం



**కోవూరు, డిసెంబరు31 ప్రభాతవార్త** :కోవూరు తహసీల్దార్ కార్యాలయంలో సంవత్సరం పాటు మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా ట్రైనింగ్ పూర్తి చేసుకుని విజయవాడ సచివాలయానికి బదిలీ అవుతున్న సంద ర్భంగా బుధవారం షేక్. మసీర్ అహ్మద్‌కు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య మాట్లాడుతూ మసీర్ అహ్మద్ విధి నిర్వహణలో అంకితభావం చూపుతూ తనకిచ్చిన విధులు, బాధ్యతలను ఈ సంవత్సర కాలం పాటు సక్రమంగా నిర్వహించారన్నారు. అటువంటి వ్యక్తి బదిలీ కావడం తమకు ఇబ్బంది అయినా ట్రైనింగ్ పూర్తి చేసుకోవడంతో బదిలీ తప్పదన్నారు. బుచ్చి తహసీల్దార్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా సంవత్సర కాలం పాటు కోవూరులో మంచి సేవలు అందించారన్నారు. అర్జీదారులకు ఎప్పుడూ ఇబ్బంది కలగకుండా సకాలంలో వారికి సేవలు అందించి మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. ఇంకా ఈ కా ర్యక్రమంలో తహసీల్దార్ నిర్మలానందబాబా, సీనియర్ అసిస్టెంట్ రమణయ్య, డిప్యూటీ తహసీల్దార్‌లు బ షీర్, మధుసూదన్‌రావు, సతీష్, డీలర్స్ అసోసియేషన్ నాయకుడు కృష్ణారెడ్డిలు ప్రసంగించారు. అనంతరం ఆయనను శాలువా,పూలబొకే మెమెంటోతోభారీస్థాయిలో సత్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలోని అధికారులు, గ్రామ రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ వసతి గృహంలో ప్రీ నూతన సంవత్సర వేడుకలు



**కోవూరు, డిసెంబరు31 ప్రభాతవార్త :** కోవూరులోని బీసీ బాలికల వసతి గృహ సముదాయంలో బుధవారం ప్రీ నూతన సంవత్సర వేడుకలను విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ సుధీర్‌కుమార్ మాట్లాడుతూ వైద్యులు కావాలనే లక్ష్యంతో ఉన్న ప్రతి విద్యార్థి పట్టుదల, సాధించాలనే తపన ఉండాలన్నారు. ఈ విధమైన ఆశ ఉన్న ప్రతి విద్యార్థి చదువు పట్ల ప్రత్యేక దృష్టి సారించి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తాను కూడా గతంలో ప్రభుత్వ పాఠశాలలో తెలుగు మీడియం చదివి వచ్చిన విద్యార్థినే అని ఈ సందర్భంగా విద్యార్థులు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను ఉపయోగించుకుని అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. సమాజానికి సేవ చేయాలనే పట్టుదలతో విద్యార్థులు పదవ తరగతిపై ప్రత్యేక దృష్టి పెట్టి మంచి ఫలితాలు సాధించాలన్నారు. డాక్టర్ సుధీర్‌కుమార్‌ను శాలువా, పుష్పగుచ్ఛంతో ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా బీసీ సంక్షేమ సాధికారత అధికారిణి పి. వెంకటలక్ష్మమ్మ, ఏబీసీడబ్ల్యూ ఎం. శ్రీదేవి, బీసీ సంక్షేమాధికారిణి సుమలత రెడ్డి, విద్యార్థులు ఉన్నారు.

## వంద రోజుల ప్రణాళికను సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, డిసెంబరు31 ప్రభాతవార్త :**విద్యాశాఖ రూపొందించిన వంద రోజుల ప్రణాళికను ప్రతి పదవ తరగతి విద్యార్థి పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయిని భారతి అన్నారు. కోవూరులోని పీఆర్ఎన్ బాలికోన్నత పాఠశాలలో బుధవారం 170 మంది పదవ తరగతి విద్యార్థులకు ఎస్సీ వసతి గృహ సంక్షేమాధికారిణి పద్మమ్మ తన సొంత నిధులతో అల్పాహారం అందజేశారు. మా ట్లాడుతూ విద్యార్థుల పట్ల ఉన్న ప్రత్యేకమైన అభిమానంతో అల్పాహారం అందించిన పద్మమ్మను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. విద్యార్థులుచదువుపట్ల ప్రత్యేకదృష్టి పెట్టాలన్నారు. ఉపాధ్యా యులు, విద్యార్థులు ఉన్నారు.

## ఎట్టకేలకు నూతన భవనం మంజూరు



**కోవూరు, డిసెంబరు31 ప్రభాతవార్త** : కోవూరులోని కొత్తూరు రోడ్డులో గతంలో ఐదు దశాబ్దాలుగా రోగులకు ఆయుర్వేద వైద్యసేవలు అందించిన ఆయుర్వేద వైద్యశాల మరమ్మతులు కావడంతో దానిని కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి 10 సంవత్సరాల క్రితం మార్పు చేశారు. అప్పటి నుంచి ఈ ఆయుర్వేద వైద్యశాల ప్రాంగణం చెత్తా చెదారాలు వేసి డంపింగ్ యార్డుగా మారిపోయి చుట్టుపక్కల వారికి ఇబ్బందికరంగా ఉండేది. ఈ నేపథ్యంలో కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకుని ఈ ఆయుర్వేద నూతన భవన నిర్మాణానికి దృష్టి సారించారు. ప్రస్తుతం ఈ ప్రాంగణంలో నూతన ఆయుర్వేద వైద్యశాల భవనానికి రూ.30 లక్షలు నిధులు మంజూరు కావడం జరిగింది. దీంతో పనులు పొందిన కాంట్రాక్టర్ కూలే స్థితిలో ఉన్న ఆయుర్వేద వైద్యశాల పాత భవనాన్ని తొలగించే ప్రక్రియకు బుధవారం శ్రీకారం చుట్టారు. దీంతో ఆ ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఎస్సీ, ఎస్టీలు చట్టాలపై మరింత అవగాహన పెంచుకోవాలి



**కోవూరు, డిసెంబరు31 ప్రభాతవార్త** ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి అనేక పథకాలు ప్రవేశపెడుతుందని వాటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ బషీర్, అన్నారు.మండలం కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలో గిరి జన కాలనీలో బుధవారం పౌరహక్కులదినం కార్యక్రమాన్ని చేపట్టారు.మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి ప్రత్యేకమైన చట్టాలు రూపొందించడం జరిగిందని వాటిని వారు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇటువంటి పౌర హక్కుల దినాన్ని ప్రతి నెల ఎస్సీ, ఎస్టీ ఏరియాలో నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాజ్యాంగంలో పొందుపరచివున్నారన్నారు. ఎస్టీ , ఎస్సీ ఏరియాలో ఎక్కడైనా దళితులు గాని, గిరిజనులు గాని ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అలాంటి సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తహసీల్ధారు సూచించారు. వచ్చిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకొటామన్నారు. ఎక్కడైనా దళితులు, గిరిజనులు గాని వివక్షతకు గురవుతుంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు జొన్నవాడ దేవస్థాన చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, , గ్రామ సచివాలయ ఉద్యోగులు, తదితరులు ఉన్నారు.

## పించన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సోమిరెడ్డి



**మనుబోలు డిసెంబర్ 31 ప్రభాతవార్త** బిసి కాలనీలో పించన్ల పంపిణీ కార్యక్రమంలో బుధ వా రం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నూతన సంవత్సరం నేపథ్యంలో ఒక్క రోజు ముందుగానే పించన్లు అందజేయడం జరిగిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నెలకు 2700 కోట్లు పించన్ రూపంలో పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వైసిపి హయాంలో పించన్ల కోసం నెలకు కేవలం 1650 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. కూటమి ప్రభుత్వం పించన్ల పంపిణీ పథకానికి ఏడాదికి 33 వేల కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. ఇప్పటి వరకు 50 వేల కోట్లు లిబ్ధిదారులకు అందించిందని ఆయన స్పష్టం చేశారు. వైసిపి సర్కార్‌తో పోల్చుకుంటే కూటమి ప్రభుత్వం 65 వేల కోట్లు అదనంగా పెన్షన్ల కోసం ఖర్చు చేస్తుందని అన్నారు. ఒక్క మనుబోలు మండలంలోనే 5575 మందికి పించన్‌గా 2.45 కోట్లు ఇస్తున్నట్లు తెలిపారు.తహసిల్దారు రమాదేవి, ఎంపిడిఓ జలజాక్షి, వర్దినేని మస్తాన్‌నాయుడు, పచ్చిపాల రామిరెడ్డి, దండు చంద్రశేఖర్‌రెడ్డి, సాని వెంకటరమణయ్య, శివుడు రాజాగౌడ్, లక్ష్మయ్యయాదవ్, తదితర అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధి కేవలం చంద్రబాబుకే సాధ్యం



**కోవూరు, డిసెంబరు31 ప్రభాతవార్త :** రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా గతంలో ఉన్న 3వేల పింఛన్‌ను 4వేలకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరులోని పదవ వార్డులో బుధవారం ఆమె పింఛన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతూ గతంలో మూడు వేలు ఉన్న దివ్యాంగుల పింఛన్‌ను రెట్టింపు చేసి 6 వేలు ఇవ్వడం అనేది దేశం మొత్తం మీద కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రమే అమలవుతుందన్నారు. వృద్ధులు, దివ్యాంగుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రతి నెల క్రమం తప్పకుండా 1వ తేదినే పింఛన్ అందిస్తున్నామన్నారు. ఒకవేళ 1వ తేది ఆదివారం కానీ, మేరైనా సెలవు దినం వస్తే ముందురోజు ఇంటికి వెళ్లి మరీ పెన్షన్ అందిస్తున్నఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు.గత ప్రభుత్వం పింఛన్ పెంచేందుకు 5 సంవత్సరాలు తీసుకున్నారన్నారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు.రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు లాంటి వ్యక్తి ముఖ్యమంత్రి కావడం ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం చేసుకున్న అదృష్టమని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడం జరిగిందన్నారు. సూపర్ సిక్స్ హామీలు నిరాటంకంగా కొనసాగిస్తున్నారన్నారు. తహసీల్దార్ సుబ్బయ్య, ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాసులు, ట్రాన్స్‌కో ఈఈ రమేష్ చౌదరి, ఇరిగేషన్ డీఈ విజయ్‌కుమార్, ఏఈ శ్రీనివాసులు, పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ యాకసిరి విజయ, ఎంపీపీ టి. పార్వతి, మండల పార్టీ అధ్యక్షుడు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, జొన్నవాడ దేవస్థాన చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, నేతలు తాడిపర్తి విజయకుమార్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి,గాదిరాజుఅశోక్‌కుమార్, పిచ్చిక మధుసూదన్‌రావు,వై.వెంక టరమణమ్మ, సింగారెడ్డి లక్ష్మీనరసారెడ్డి, రమేష్, కూటమి నాయకులు సీహెచ్ శ్రీనివాసులురెడ్డి,పోలిశెట్టివెంకట సుబ్బారావు,వేగూరు సర్పంచ్ అమరావతి,ఎంపీటీసీ నాగరాజు, బత్తల రమేష్‌యాదవ్, బాల రవి,ఆదాలశివారెడ్డి, సుబ్బానాయుడు, కరేటి శ్రీనివాసులు,, బెల్లంకొండ విజయ్‌కుమార్, మాజీ ఎంపీపీఉమా,అనిల్, ఉన్నారు.

## ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా లక్కాకుల పెంచలయ్య రెండోసారి ఎన్నిక



**నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 31, ప్రభాతవార్త** ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలు భాగంగా పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు లక్కాకుల పెంచలయ్య సీనియర్ సహాయకులు జిల్లా పరిషత్ నెల్లూరు వారు రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైనారు గత 15 సంవత్సరాలుగా ఎన్జీవో అసోసియేషన్‌లో డిసి మెంబెర్ గాను డిఇసి మెంబర్ గాను స్టేట్ కౌన్సిలర్‌గా జిల్లా వైస్ ప్రెసిడెంట్ గానూ జాయింట్ సెక్రెటరీగాను, ఇప్పుడు జిల్లా ఆర్గనైజ్ సెక్రటరీగా రెండోసారి ఎన్నిక అయినారు రెండోసారి ఎన్నిక చేసిన సందర్భంగా పంచాయతీ రాజ్ ఉద్యోగులందరికీ, ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్, రాష్ట్ర కార్యదర్శి డివి రమణకి, జిల్లా అధ్యక్షులు బండారుపల్లి వెంకటేశ్వర్లుకి జిల్లా కార్యదర్శి గాదిరాజు రామకృష్ణకి, అసోసియేట్ అధ్యక్షులు నందిమండలం ఆంజనేయ వర్మ ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ రాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు.

## ఇసుక రవాణాలో తగిన జాగ్రత్త చర్యలు తీసుకోండి : కమిషనర్ వై.ఓ.నందన్

**నెల్లూరు కార్పోరేషన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో భవన నిర్మాణాలకు అవసరమైన ఇసుక, మట్టి డెబ్రిస్ తదితర సామాగ్రి రవాణా సందర్భంలో లారీలు, ట్రిప్పర్లు, ట్రాక్టర్లు, ఎద్దుల బండ్లు నిర్వాహకులు తగిన జాగ్రత్త చర్యలు తీసుకొని రోడ్లపై వాటిని వెదజల్లకుండా తరలించాలని కమిషనర్ వై.ఓ.నందన్ సూచించారు. స్థానిక 54వ డివిజన్ భగత్‌సింగ్ కాలనీ ప్రాంతంలో బుధవారం ఇసుకను రవాణా చేస్తున్న ఎడ్లబండ్లను ఆపి వాటి యజమానులతో కమీషనర్ మాట్లాడారు. రవాణా సమయంలో ఇసుక రోడ్లపై పడకుండా బండికి నలువైపులా చెక్కలను, ఇసుకపైన పట్టను కప్పు కోవాలని సూచించారు. ఇసుక, ఇతర సామాగ్రి రవాణా సమయంలో నిర్దేశించిన ప్రమాణాలను పాటించకుంటే జరిమానాలు విధిస్తామని కమిషనర్ హెచ్చరించారు.

## నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన నలంద వరల్డ్ స్కూల్



**కావలి, డిసెంబర్ 31 ప్రభాతవార్త :** కావలి వెంకటరావు నగర్‌లోని నలందా వరల్డ్ స్కూల్ విద్యార్థులు యాజమాన్యం టీచర్స్ కలిసి ప్రతి ఏడాది ఆఖరి రోజున పేదలకు సాయం చేయాలనే తలంపుతో సంయుక్త సేవా స్వచ్ఛంద సేంస్థ అధ్యక్షుడు గంగపట్టనం సురేంద్ర, సభ్యులు ప్రసాద్‌రావు పర్యవేక్షణలో పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నలంద గ్రూప్ ఆఫ్ స్కూల్ డైరెక్టర్లు వహీం,వహీంలు మాట్లాడుతూ అనాధలు అభాగ్యులు, పేదవారి కష్టాల్ల తమ వంతు సాయం చేయాలనే సంకల్పంతో సాయం చేయడం జరుగుతుందని తెలిపారు. మనం ఒకరికి సాయం చేస్తే మనకు అన్ని విదాలు దేవుడు సాయం చేస్తారని తెలిపారు. ఉన్నదానిలో కొంత పేదలకు సాయం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా నలందా విద్యాసంస్థల యాజమాన్యానికి సంయుక్తసేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సురేంద్ర అభినందనలు తెలిపారు. స్కూల్ ప్రిన్సిపాల్ ఫరీదా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెన్షనర్లకు లైఫ్ సర్టిఫికెట్లు చేయబడును

**కావలి, డిసెంబర్ 31 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో స్థానిక పెన్షనర్ల భవనంలో జరిగిన 1వ తేది నుంచి ఫిబ్రవరి 28వ రకు ఉదయం 10గంటల నుంచి సర్వీస్ పెన్షనర్లకు, ప్యామిలీ పెన్షనర్లకు లైఫ్ సర్టిఫికెట్లు చేయబడునని బుధవారం ప్రెసిడెంట్ పి.రవికుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆధార్ నెంబర్, పిపిఒ నెంబర్, సిఎఫ్ఎంఎస్ ఐడి నెంబర్, బ్యాంకు ఖాతా నెంబర్‌తో పాటు మొబైల్ నెంబర్ కూడా తీసుకొని రావాలని తెలిపారు.

## కావలి నియోజకవర్గం ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు : ఎమ్మెల్యే



**కావలి, డిసెంబర్ 31 ప్రభాతవార్త :** నూతన ఆంగ్ల సంవత్సరంలో ప్రతి ఒక్కరి జీవితంలో సరికొత్త వెలుగులు నింపాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆంగ్ల సంవత్సరం ఆరంబాన్నిపురష్కరించుకొని నియోజకవర్గ ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గత ఏడాదిచేదు అనుభవాలు, భాదకరమైనజ్ఞాపకాలు మరిచిపోయి నూతనసంవత్సరం ప్రతి కుటుంబానికి కొత్త ఆశలు, కొత్త విజయాలు తీసుకురావాలని ఆకాక్షించారు. సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్, మంత్రి నారాలోకేష్‌ల సారద్యంలో కొనసాగుతున్న కూటమి ప్రభుత్వం నూతన సంవత్సరంలో ప్రజలకు మరింత మేలు జరగాలని తెలిపారు. రాష్ట్రాన్ని ప్రగతిబాలో నడిపిస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు పూర్తి మద్దతు ఉందన్నారు.

## బైక్ మెకానిక్ అసోసియేషన్ నూతన కమిటీ ఎంపిక



**కావలి, డిసెంబర్ 31 ప్రభాతవార్త :** కావలి విక్రమ సింహపురి బైక్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏర్పాటు చేసుకున్న సందర్బంగా బుధవారం పట్టణంలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు అసోసియేషన్ అధ్యక్షులు ఎస్‌కెబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మోకానిక్ సోదరులు ఒకరినొకరు తినిపించుకొని ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపుకొన్నారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ అసోసియేషన్ ఏర్పాటు చేసి మూడు సంవత్సరాలు అయిన సందర్భంగా నూతన కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో విక్రమసింహపురి బైక్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## కావలికి జిల్లా హోదా కల్పించకపోవడం విచారకరం



**కావలి, డిసెంబర్ 31 ప్రభాతవార్త :** జిల్లాల పునర్విభజన ఎన్నిసార్లు జరిగిన కావలికి జిల్లా హోదా కల్పించకపోవడం విచారకరమని విశ్రాంత ప్రధానోపాద్యాయిని సి.శారద తెలిపారు. ఈసందర్భంగా ఆమె బుధవారం మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో జిల్లాల పునర్విభజన జరిగినపుడు జిల్లాగా అన్ని విధాల అర్హత కలిగిన కనకపట్నం అవుతుందని బ్రహ్మంగారు చెప్పిన కావలిని జిల్లాగా చేయడాన్ని విశ్వరించారన్నారు. నాటి ఎమ్మెల్యే, పార్లమెంటు సభ్యులు దీనిపై పట్టించుకోలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం విద్యాకేంద్రంగా అంగన్‌వాడి నుంచి పీజి, ఇంజనీరింగ్ విద్యాకేంద్రంగా అభివృద్ధి చెందిన వస్త్ర వ్యాపారంలో రెండవ ముంబైగా పేరుతెచ్చుకొని అన్ని రకాల వాణిజ్యాలు, వ్యవసాయం పాడి పరిశ్రమగా అభివృద్ధి చెంది జాతీయ రహదారికి అతిసమీపంలో ఉండి దక్షణమదయ రైల్వేజోన్‌లో ఉండి పలు దేవాలయాలు, సినిమా హాల్స్, ఉండి దస్తగిరిలో విమానాశ్రయం, ఏర్పాటు అవుతున్న కావలికి జిలాస్థాయిని కల్పించలేకపోవడం భాదాకరమన్నారు. ప్రభుత్వ ప్రగతిశీలత ఎలా ఉందో తెలుస్తుందన్నారు. కావలి ప్రస్తుత ఎమెమల్యే, ఎంపిలు పట్టించుకొని కావలి జిల్లాగా ఏర్పాటు చేసిఉంటే కావలి పట్టణ, నియోజకవర్గ నివాసులకు కొత్త సంవత్సర కానుక అయి ఉండేది అన్నారు. రాష్ట్ర చరిత్రలో పస్తుత కూటమి ప్రభుత్వం పేరు చిరస్థాయిగా నిలిచిపోయేది అన్నారు.

## హోరాహోరీగా క్రికెట్ సెమీఫైనల్స్



**కావలి, డిసెంబర్ 31 ప్రభాతవార్త :** విక్రమ సింహపురి యూనివర్సిటీ కాలేజ్ కావలి నందు వివిస్యు కావలి జోన్ క్రికెట్ సెకండ్ సెమీఫైనల్స్ బుధవారం హోరాహోరీగా జరిగినది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చిలుమూరి శ్రీనివాసరావు టోర్నమెంటు అబ్జర్వర్ డాక్టర్ పి.ప్రసాద్‌రెడ్డి, సీనియర్ క్రీడాకారుడు లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ చేవూరు మణికంఠ, తిరుపాలు, వయల శ్రీనివాసులు క్రీడాకారులను పరిచయం చేసుకోవడం జరిగింది. ప్రిన్సిపాల్ టాస్ వేయగా స్థానిక శ్రీచైతన్య కళాశాల జట్టు బ్యాటింగ్ ఎంచుకొని 15ఓవర్లకు 124పరుగులు చేయడం జరిగింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కావలి విక్రమసింహపురి యూనివర్సిటి కళాశాల జట్టు 11ఓవర్లలో 125పరుగుల చేసి 8వికెట్లు తేడాతో విజయం సాధించింది. నేడు ఫైనల్స్‌లో కావలి జవహర్‌బారతి జూనియర్ కళాశాల జట్టు, విక్రమ సింహపురి యూనివర్సిటి కాలేజ్ జట్ట తలపడనున్నాయి.

## అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు



**నెల్లూరు కార్పోరేషన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త :**నూతన ఆంగ్ల సంవత్సరాదిని పురష్కరించుకొని నెల్లూరు నగరపాలక సంస్థ పరిదిలోని ప్రజలందరికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు కార్పోరేషన్ ఇన్‌చార్జ్ మేయర్ పోలుబోయిన రూప్‌కుమార్ యాదవ్, కమిషనర్ వై.ఓ.నందన్‌లు బుధవారం ఒక సంయుక్త ప్రకటన ద్వారా తెలిపారు. నూతన సంవత్సరం వేడుకలను కుటుంబ సభ్యులు, స్నేహితులతో ప్రజలంతా సంతోషంగా గడుపుకోవాలని తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో తమ రంగాలలో ఉన్నతి సాధించాలని వారు ఆకాంక్షించారు.

## భవితా కేంద్రంలో కేక్ కట్ చేసిన కోదండరామిరెడ్డి



**బుచ్చి డిసెంబర్ 31 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని భవిత కేంద్రంలో టిడిపి సీనియర్ నేత , హస్పటల్ డైరక్టర్ దొడ్ల కోదండరామిరెడ్డి, ఆయన సోదరి పొన్నలూరు సునీలమ్మ, బెజవాడ శ్రీనాద్‌రెడ్డి ఆధ్వర్యంలో కేకున్ కట్ చేశారు. భవితా కేంద్రంలోని విద్యార్థులకు తినిపించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతు విద్యార్థుల సమక్షంలో న్యూయర్ జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. భవితా కేంద్రంలో చిన్నారులు అంటే తమకు ఎంతో ఇష్టమని చెప్పారు.కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి నాయకత్వంలో భవితా పిల్లలకు రాబోయే రోజులలో వారికి కావలసిన అవసరాలు తీరుస్తామని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శేషమ్మ, పిల్లలు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 5వ సచివాలయం నిర్మాణం పూర్తి చేయండి



**బుచ్చి డిసెంబర్ 31 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని 16,13 వార్డుల ప్రజలకు సేవలు అం దించేందుకు 5 సచివాలయం శంకుస్థాపన చేసి కొంత వరకు నిర్మాణం చేసి బిల్స్ రాలేదని కాంట్రాక్టర్ పని ఆపివేశారని ,పనులు ఆగిపోయి సుమారు నాలుగు సంవత్సరాలు అవుతుందని కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీ లమ్మ కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. గతంలో 16 వార్డులో నగర పంచాయతీ భవన నిర్మాణం నిలుపుదల గురించి తమకి వినతిపత్రం ఇచ్చిన తరువాత మీరు భవన నిర్మాణం పనులు మొదలు పెట్టించారు అందుకు ధన్యవాదాలు అని చెప్పారు. అలాగే 5 సచివా లయం పనులు చేపట్టాలని అన్నారు. చెన్నూరు - రాజుపాళెం రోడ్డు 16 వవార్డులో ఉన్నది ఈరోడ్డుకి ఇరువైపుల ప్రభుత్వ కార్యాలయాలు కలిగినిత్యం ప్రజలు,నాయకులు తిరుగుతు ఉంటారు. ఈ రోడ్డు కూడా చాలా అద్వాన్నంగా ఉంది తమరు స్పందించి రిజిష్టార్ ఆఫీసు వద్ద నుండి ఆంజనేయస్వామి గుడి వరకు వెంటనే కొత్తరోడ్డు వేయించాలని కోరినట్లు ఆమె తెలిపారు.

## ఎస్ఐ జమాల్‌వలిని సత్కరించిన క్రీడాకారులు



**కావలి, డిసెంబర్ 31 ప్రభాతవార్త :** కావలి ఒకటవ పట్టణ సబ్‌ఇన్స్‌పెక్టర్‌గా విశిష్ట సేవలు అందించిన జమాల్‌వలి పదవివిరమణ పురష్కరించుకొని స్థానిక జవహార్‌భారతి డిగ్రీ మరియు జూనియర్ కళాశాలల అథ్లెటిక్ మీట్ వాలీబాల్ పోటీలు నిర్వహించి బహుమతులను బుధవారం ఆయన చేతుల మీదుగా ప్రధానం చేయడం జరిగింది. అనంతరం కావలిలోని వాలీబాల్ క్రీడాకారులు అందరూ కలసి వారిని దుశ్శాలవాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఇక నుంచి ఎస్ఐ జమావలి గ్రౌండ్‌కు వచ్చి క్రీడాకారులను తీర్చిదిద్దాల్సిందిగా క్రీడాకారులందరూ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజిల్ డైరెక్టర్ డాక్టర్ పి.ప్రసాద్‌రెడ్డి,క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఈదూరులో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం



**తోటపల్లి గూడూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** మండలంలోని ఈదూరు గ్రామంలో బుధవారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. శాసనసభ్యులు సో మిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నేత, శాలివాహన సంఘ రాష్ట్ర అధ్యక్షులు మోచర్ల మధు, అనీల్ చౌదరి కలిసి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. పెన్షన్ల పంపిణీ అనంతరం వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ప్రజలకు అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## టిపీ గూడూరు మండల నేతలకు ఘన సత్కారం




**తోటపల్లి గూడూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లడంలో కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కార్యకర్తలకు అవార్డుల ప్రదానోత్సవం సందర్భంగా నెల్లూరు వేదాయపాళెం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొత్తం 32 మంది కార్యకర్తలకు అవార్డులు అందజేశారు. సోమిరెడ్డి మాట్లాడుతూ, అవార్డులు పొందిన 32 మందికే కాకుండా ప్రతి కార్యకర్త ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఉత్సాహంగా ముందుకు సాగుతున్నారని ప్రశంసించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అరాచకాలు, అక్రమ కేసులకు ఎదురొడ్డి కార్యకర్తలు ధైర్యంగా నిలబడ్డారనిగుర్తుచేశారు. 2025లో కూటమి ప్రభుత్వ పాలన విజయవంతంగా కొనసాగుతోందని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బీజేపీ సహకారంతో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో కొత్త చరిత్ర సృష్టించారని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మూసివేసిన కీలక శాఖలను తిరిగి గాడిలో పెట్టామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ అవార్డుల ప్రదానోత్సవంలో తోటపల్లి గూడూరు మండలం నుంచి పోట్లపూడి నేత వేలూరు భరత్ రెడ్డి, కొనతం రఘుబాబు, ఏంబేట్టి మస్తాన్ తదితర నేతలు అవార్డులు అందుకున్నారు. తోటపల్లి గూడూరు మండలానికి చెందిన పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు



**ఆత్మకూరు ,డిసెంబరు31,ప్రభాతవార్త** :2026 నూతన సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నట్లు ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అందరూ ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని భోగభాగ్యాలు,సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. అన్ని వర్గాల ప్రజలకు నూతన సంవత్సరం సరికొత్త ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని , ఆనందాన్ని సమకూర్చాలని ప్రతి కుటుంబం ఆర్థికంగా ప్రగతి పథంలో సాగాలని కోరారు. నియోజకవర్గ ప్రజలకు, వైఎస్ఆర్‌సిపి నాయకులకు , కార్యకర్తలకు, అభిమానులకు, ప్రజా ప్రతినిధులకు , అధికారులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## పేదల జీవితాల్లో కూటమి ప్రభుత్వం వెలుగులు



**వింజమూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త** గత ప్రభుత్వంలో అస్తవ్యస్తంగా ఉన్న పాలనను గాడిలో పెట్టి రాష్ట్రంలోని పేదల జీవితాల్లో కూటమి ప్రభుత్వం వెలుగులు నింపిందని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. బుధవారం వింజమూరు మండలం ఊటుకూరు పంచాయతీ పరిధిలోని తక్కెళ్ళపాడు ఎస్సీ కాలనీలో పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. వింజమూరు మండల నేతలు స్థానిక ఊటుకూరు తక్కెళ్ళపాడు నేలతో కలిసి ఎస్సీ కాలనీలో పింఛన్ పంపిణీ చేశారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని ప్రభుత్వ పరిపాలన గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజల సేవలో ఉందని మాటలు చెప్పడం కాకుండా చేతల్లో చేసి చూపిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం వచ్చాక ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వం సాధించిన విజయాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి విస్తృంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలది అని అన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలుతో పేద మధ్య తరగతి కుటుంబాలకు నేరుగా మేలు చేకూరుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సుమారు 51 వేల కోట్లు పింఛన్ల పంపిణీకి ఖర్చు చేసిందన్నారు. స్రనఈత శక్తి ఉచిత బస్సు పథకానికి మహిళలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. నియోజకవర్గంలోని పల్లెలు, కక్ష పూరిత రాజకీయాలు చేయకుండా ప్రశాంతంగా ఉండాలన్నారు. అలాగే నియోజకవర్గ పరిధిలో 13500 ఇంటి నిర్మాణాల కోసం దరఖాస్తు వచ్చాయని వాటిని అధికారులు పరిశీలించి నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేస్తారన్నారు. అంతే కాకుండా అనేక ప్రాంతాలలో జీరో సిగ్నల్ ఉన్న ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి సారించి 21 సెల్ టవర్స్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. రాబోయే రోజుల్లో ఇండస్ట్రీ పరంగా ఉదయగిరి నియోజకవర్గం ముందడుగు వేయబోతుందన్నారు. ఈ సందర్భంగా కాలనీలోని వాసులు సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్, రామాలయం గుడి నిర్మాణం కొత్త పెన్షన్లు మంజూరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వచ్చారు. వెంటనే పరిష్కరిస్తానని రాబోవు రెండు మూడు సంవత్సరాలలో తాగునీరు, సాగునీరు తీసుకువస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో కొప్పోలు రామారావు, ఎంపీపీ ఆనంగి రమణయ్య, సొసైటీ డైరక్టర్ కోడూరు నాగిరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి చేబ్రోలు వసం తరావు, నాయకులు ఏగినేని శ్రీనివాసులు నాయుడు, పాములపాటి మాల్యాద్రి, కొండపల్లి వెంకటేశ్వరరావు, దుద్దిగుంట శ్రీనివాస్‌రెడ్డి, జనసేన నాయకులు వెంకీ మాలకొండయ్య, ఊటుకూరు పంచాయతీ కార్యదర్శి పెంచలయ్య, నాయకులు అంచూరి శ్రీనివాసులు, పుల్లయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షునికి శుభాకాంక్షలు



**వింజమూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త** జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బీద రవిచంద్రను వింజమూరు మండల నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘ అధ్యక్షుడు షేక్ షరీఫ్ బుధవారం నెల్లూరులో జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర నివాసంలో షరీఫ్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ కొరకు అహర్నిశలు పని చేస్తున్న నాయకుడుకు పార్టీ అధిష్టానం సముచిత స్థానం కల్పించిందని జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో పరిచయాలు అధ్యక్షుడు బీద రవిచంద్రకు ఉండడంతో ప్రతి ఒక్కరూ నాయకుడు, కార్యకర్త వెళ్లి సమస్యలు చెప్పి పరిష్కరించుకునేందుకు వీలుంటుందని అన్నారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.

## దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలు



**ఇందుకూరుపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలం టీడీపీ యువ నాయకులు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి నివాసం వద్ద ముందస్తు జన్మదిన వేడుకలను బుధవారం టీడీపీ పార్టీ శ్రేణులు, నా యకులు, కార్యకర్తలు, యువత, అభిమానులు, ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోడూరు కమలాకర్‌రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా అభిమానుల నడుమ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. స్వచ్ఛందంగా దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు ఏకొల్లు పవన్ రెడ్డి, దాసరి విజయ్ కుమార్, జనసేన నాయకులు గుడి హరి కుమార్‌రెడ్డి, పార్లమెంట్ అధికార ప్రతినిధి చెంచు కిషోర్ యాదవ్, బండ్ల ఉదయ్ కుమార్, బండ్ల మల్లిఖార్జున్, ఉపాధ్యక్షులు కూకటి వెంకటేశ్వరరెడ్డి, కొత్తూరు గ్రామ పార్టీ అధ్యక్షులు నట్రంబాక శ్రీనివాసులు, కాదురు రాధాకృష్ణారెడ్డి, పాల్గొన్నారు.

## నెల్లూరు అపోలో హాస్పిటల్‌లో అరుదైన వైద్య చికిత్స

**- వివరాలు వెల్లడించిన డాక్టర్ భక్తవత్సల రెడ్డి, డాక్టర్ శ్రావణి రెడ్డి, డాక్టర్ శ్రీరామ్ సతీష్, డాక్టర్ బిందుభార్గవిరెడ్డి**




**నెల్లూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త -వైద్యం** వైద్య రంగంలో మారుతున్న చికిత్సా విధానాలకు అను గుణంగా నూతన వైద్య పరికరాలతో అనుభవజ్ఞులైన వైద్యులతో ప్రజలకు వైద్య సేవలు అందిస్తోంది. నెల్లూరులోని అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ అనేక అరుదైన శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తూ దేశంలోనే అపోలో హాస్పిటల్స్ మొదటి స్థానంలో నిలుస్తున్నాయి. తాజాగా నెల్లూరులోని అపోలో స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఓ వ్యక్తికి అరుదైన వైద్య చికిత్సను చేపట్టి ప్రాణాలను నిలబెట్టింది. కేవలం మెట్రో నగరాలకే పరిమితమైన ఆ వైద్యం మొట్ట మొదటి సారిగా నెల్లూరులోని అపోలో బృందం విజయవంతంగా నిర్వహించింది. ఆ వివరాలను అపోలో హాస్పిటల్ చీఫ్ కార్డియాలజిస్ట్ డాక్టర్ చిర్రా భక్తవత్సలరెడ్డి, ప్రముఖ పల్మనాలజిస్ట్ డాక్టర్ శ్రావణిరెడ్డి బుధవారం హాస్పిటల్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించి తెలియజేశారు. కావలి పట్టణానికి చెందిన 37 సంవత్సరాల వయస్సు కలిగిన రాగరాజు అనే వ్యక్తికి నోటి నుండి ఆగకుండా తీవ్రమైన రక్తస్రావం అవుతుండగా వారి కుటుంబ సభ్యులు అపోలో హాస్పిటల్‌లో క్లిష్టమైన సమస్యలకు కూడా వైద్య సేవలు అందించే పరికరాలతో పాటు అనుభవజ్ఞులైన వైద్య బృందాలు అందుబాటులో ఉన్నాయని చెబుతూ రోగి నాగరాజుకు బ్రాంకిల్ ఆర్టీ ఎంబోలైజేషన్ అనే పద్ద ద్వారా చికిత్స చేసి ప్రాణాలు నిలబెట్టామన్నారు. ఈ విధానం ద్వారా ఎక్కడైతే రక్తనాళానికి రంధ్రం పడిందో అక్కడ కాయిన్‌ను అమర్చి నోట్లో నుండి వస్తున్న రక్త స్రావాన్ని నివారించామన్నారు. చికిత్సా విధానం విజయవంతంగా సాగిందని, ప్రస్తుతం రోగి పూర్తిగా కోలుకున్నారని వైద్యులు డాక్టర్ భక్తవత్సల రెడ్డి, డాక్టర్ శ్రావణి రెడ్డి తెలిపారు. ఈ తరహా చికిత్స జరగడం నెల్లూరులో ఇదే మొదటి సారి అని స్పష్టం చేశారు. ఈ విలేకర్ల సమావేశంలో హాస్పిటల్ డైరక్టర్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్, యూనిట్ హెడ్ డాక్టర్ బింధు భార్గవిరెడ్డి పాల్గొని మాట్లాడారు. అన్ని రోగాలకు నెల్లూరు అపోలో హాస్పిటల్‌లో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు.

## నెల్లూరును మోడల్ సిటీగా తయారు చేయడమే నా లక్ష్యం



**నెల్లూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త -వైద్యం** నెల్లూరును మోడల్ సిటీగా తయారు చేయటమే నా లక్ష్యమని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. ఆత్మకూరు బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన నూతన వసతులను ఆయన ప్రారంభించారు. ముందుగా మంత్రికి ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, బీజేపీ, జనసేన, టీడీపీ నేతలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆర్టీసీకి సేవలందిస్తున్న పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు అందజేశారు. వసతుల కల్పనకు ముందుకొచ్చిన దాతలను మంత్రి నారాయణ సన్మానించి అభినందించారు. మంత్రినారాయణ మీడియాతో మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్‌లో నూతన వసతుల కల్పనకు దాతలు ముందుకు రావడం శుభపరిణామని, ప్రయాణికులకు స్వచ్ఛమన నీరు అందించేందుకు ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసిన మెడికవర్ గ్రూపు చైర్మన్ డాక్టర్ అనిల్ కృష్ణారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే 50 కుర్చీలు ఏర్పాటు చేసిన లలితా జ్యువెలరీ, ఫ్లోర్ క్లీనింగ్ చేసిన మెకరానా మార్బుల్స్ యజమానలకు అభినందనలు తెలియజేశారు. ఆర్టీసీ అభివృద్ధికి జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి ఎనలేని కృషి చేశారని, పీఎస్ఆర్ బస్టాండ్ బోర్డులను పొట్టి శ్రీరాములు ఆత్మకూరు బస్టాండ్‌గా బోర్డులు మార్చి, భావితరాలకు అమరజీవి త్యాగాన్ని గుర్తు చేసేలా ఫొటోలు ఏర్పాటు చేయడం మంచి ఆలోచన అని మంత్రి అన్నారు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగాఉందన్నారు. సురేష్‌రెడ్డి అభ్యర్ధన మేరకు ఆత్మకూరు బస్టాండ్ వద్ద నిరూపయోగంగా ఉన్న పబ్లిక్ టాయిలెట్స్‌ను అధికారులతో కలిసి పరిశీలించామని, ప్రయాణికులతో పాటు, స్థానికులకు ఉపయోగపడేలా అత్యాధునికంగా టాయిలెట్స్ నిర్మిస్తామన్నారు. రోడ్డు నిర్మాణ పనులు కూడా చేపడతామన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులు ఊబిలోకి నెట్టి వెళ్లిందని, మున్సిపాలిటీలను నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. మున్సిపల్ శాఖకు చెందిన 4 వేల కోట్లు దారి మళ్లించిందన్నారు. సీఎం చంద్రబాబు అనుభవంతో రాష్ట్ర పురోభివృద్ధి మొదలైందన్నారు. వైఎస్సార్‌సీపీ ఆపివేసిన అన్ని పనులు తిరిగి ప్రారంభించామని, నెల్లూరును మోడల్ సిటీగా తయారు చేయటమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. బస్టాండ్ వద్ద ట్రాఫిక్ సమస్య లేకుండా పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని మార్చేందుకు ఆర్యవైశ్యులు అంగీకరించారని ఏకాభిప్రాయానికి వచ్చిన వారిని అభినందిస్తున్నామన్నారు. విగ్రహం ఏర్పాటు చేసిన చోట ఫౌంటైన్, గార్డెన్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. కాలుష్య నివారణ కోసం నెల్లూరుకు ఎలక్ట్రిక్ బస్సులు రాబోతున్నాయని, ప్రజోపయోగకరమైన పనులు సత్వరం పూర్తి చేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో జోనల్ పరిధిలోని అన్ని ఆర్టీసీ బస్టాండుల్లో అభివృద్ధి జరగాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. అనంతరం ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి నారాయణ అలుపెరగని శ్రామికుడని, అనేక పథకాలకు రూపకర్త అన్నారు. సీఎం చంద్రబాబుకి తలలో నాలుకలాంటి వారన్నారు. పేదల పట్ల ప్రత్యేక అభిమానం ఉన్న గొప్ప వ్యక్తి మన నారాయణ అని, అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నారన్నారు. 70 వేలకు పై చిలుకు మెజార్టీ ఇచ్చిన సిటీ ప్రజల రుణం తీర్చుకొంటున్నారని తెలియజేశారు. వీధి వ్యాపారులకు తోపుడు బండ్లు ఇచ్చి అండగా నిలుస్తున్నారని, గత ప్రభుత్వం ఆర్టీసీని అస్తవ్యస్తం చేసిందని, ఆర్టీసీ ఉద్యోగుల ప్రయోజనాలకు గండి కొట్టిందన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో కార్మిక సంక్షేమ ప్రభుత్వం నడుస్తోందని, అన్ని వర్గాల సుఖ సంతోషాలతో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డీపీటీఓ షమీమ్, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బ్రహ్మం గుప్తా, జనసేన నేత సుజయ్, లలితా జ్యూయలరీ, మెడికవర్ ప్రతినిధులు, బీజేపీ, జనసేన, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చల్లా సోదరులు



**వింజమూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త** వింజమూరు మండల ప్రజలకు అధికారులకు సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 31న వేడుకల నిర్వహణపై ప్రజలకు, యువతకు పలు కీలక సూచనలు చేశారు. నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా ప్రశాంతంగా జరుపుకోవాలి, ఈ నూతన సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటున్నామన్నారు. అలాగే కూటమి నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, వివిధ సంఘాల నాయకులకు, అన్ని శాఖల అధికారులకు, ముందుగా అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆత్మీయ సమావేశం



**వింజమూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త** మండలంలోని చాకలకొండలోని రాధాకృష్ణ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందుపాత, కొత్త ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ పాఠశాల నందు గత కొన్ని సంవత్సరాలుగా బాధ్యతలు నిర్వహించి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, బదిలీపైఈ పాఠశాలకు వచ్చిన ఉపా ధ్యాయునికి, ప్రమోషన్‌పై వివిధ పాఠశాలకు వెళ్లిన ఉ పాధ్యాయులకు, ఇదే పాఠశాలలో పని చేస్తూ మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయిన అవార్డు అందుకున్న ఉపాధ్యాయునికి, ఇదే పాఠశాలలో ప్రమోషన్ పొందిన వ్యాయామ ఉపాధ్యాయునికి, నూతనంగా 2025 డీఎస్సీ ఉపాధ్యాయ ఉద్యోగం పొందిన ఉపాధ్యాయుని, ఉపాధ్యా యులకు, ఎంఆర్సీ సిబ్బందికి, ఆత్మీయ సమావేశం ఘన సన్మానం ప్రధానోపాధ్యాయులు పి.రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.పై కార్యక్రమంలో ఎంఈఓ-1 పి.రమేష్, ఏ.సుభాషిణి, ఎస్.తులసీరామ్ రెడ్డి, షమీల బేగం, ప్రతాప్, నరేష్, మస్తానయ్య, వెంకటేశ్వర్లు, మము లాభి,లక్ష్మీ ప్రసన్న, లక్ష్మయ్య, మహేష్, మోహన్‌రావు, సూరా రామిరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు వెలుగోటి కృష్ణ, ఎమ్మార్సీ సిబ్బంది మౌనికరెడ్డి, ధర్మారెడ్డి హాజరత్‌రెడ్డి, జలీల్ పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి నారాయణ



**నెల్లూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త- వైద్యం** జిల్లా , రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి నారాయణ హృదయ పూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఈ నూతన సంవత్సరం మీ అందరి జీవితాల్లో సరికొత్త ఆనందాన్ని, విజయాలను తీసుకురావాలని కోరుకుంటున్నట్లు. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో శ్రేయస్సుతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ, నూతన సంవత్సరంలో చేపట్టే ప్రతి పనిలోనూ విజయం వరించాలని శుభాభినందనలు తెలియజేశారు..

